పేదలకే తొలి ప్రాధాన్యం

- ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి
- ఇందిరమ్మ ఇళ్ల మొబైల్ యాప్ ప్రారంభం

03

అక్షర దర్బార్

వెల ₹5

www.aksharadarbar.com

voice of the people

గురువారం 05, డిసెంబర్ 2024 | సంపుటి :02 | సంచిక :257 | పేజీలు :05

రూ.కోటి ప్రపోజల్!

- పెళ్లి చేసుకోవాలి.. లేదంటే డబ్బు ఇవ్వాలని, యువతి తరఫున ప్రతిపాదన
- ఎస్సై హరీష్ సూసైడ్ కేసు విచారణలో వెలుగులోకి పలు అంశాలు

05

ట్రిబుల్ ఆర్

- వరంగల్ మహానగరం సమగ్ర అభివృద్ధి లక్ష్యంగా ప్రణాళిక
- ఔటర్, ఇన్నర్, రీజినల్ రింగ్ రోడ్లపై స్పెషల్ ఫోకస్
- ఓఆర్ఆర్ నిర్మాణం కోసం ఎన్ హెచ్ ఏఐకి లేఖ

- మామునూరు ఎయిర్‌పోర్టు నుంచి ఎక్స్ ప్రెస్ హైవేకు ప్రతిపాదన
- ఐఆర్ఆర్ నిర్మాణం పూర్తికి త్వరలో భూసేకరణ
- ఆ రెండు ప్రాంతాల్లో ఫ్లైవోవర్... ఆర్వోబీ
- అండర్ గ్రౌండ్ డ్రైనేజీకి 70 శాతం డీపీఆర్ సిద్ధం
- హన్మకొండ బస్‌స్టేషన్‌కు ఆధునిక హంగులు..
- ట్రైసిటీలో మూడు మోడ్రన్ బస్‌స్టేషన్లు.. వీటిని కలుపుతూ నియోమెట్రో..
- నిధుల కొరతలేదు.. డెవలప్ మెంట్ పైనే దృష్టి
- మారనున్న చారిత్రక ఓరుగల్లు రూపురేఖలు
- మహా నగరంలో మళ్లీ ఊపందుకున్న రియల్ ఎస్టేట్
- 'అక్షరదర్బార్'తో కుడా చైర్మన్ ఇనగాల వెంకట్రాంరెడ్డి

2041 మాస్టర్ ప్లాన్‌తో చారిత్రక ఓరుగల్లు రూపురేఖలు మారబోతున్నాయి. హైదరాబాద్‌కు దీటుగా వరంగల్ మహా నగరాన్ని తీర్చిదిద్దేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉంది. అభివృద్ధిలో కీలకపాత్ర పోషించే రోడ్ల నిర్మాణాలపై ప్రత్యేక దృష్టిపెట్టింది. అందులో భాగంగా మహానగరంలో ట్రాఫిక్ సమస్యకు చెక్‌పెడుతూ, భవిష్యత్ అవసరాలను దృష్టిలో పెట్టుకొని ఇన్నర్, ఔటర్, రీజినల్ రింగ్ రోడ్లతో ప్రగతికి బాటలు వేస్తోంది. హన్మకొండ హంటర్ రోడ్డులో న్యూశాయంపేట వద్ద ఫ్లైవోవర్, న్యూశాయంపేట మీదుగా భట్టుపల్లి రోడ్డుపై రైల్వే ట్రాక్ వద్ద రైల్వే ఓవర్ బ్రిడ్జి(ఆర్వోబీ) నిర్మాణాలపై కసరత్తు జరుగుతోంది అని కాకతీయ అర్బన్ డవలప్‌మెంట్ అథారిటీ (కుడా) చైర్మన్ ఇనగాల వెంకట్రాంరెడ్డి తెలిపారు. హైదరాబాద్ తర్వాత రాష్ట్రంలో అతిపెద్దదైన వరంగల్ ను రెండో రాజధానిగా తీర్చిదిద్దుతామని ప్రభుత్వం ప్రకటించిన నేపథ్యంలో కుడా చైర్మన్ ఇనగాల వెంకట్రాంరెడ్డి గురువారం 'అక్షరదర్బార్' ఇంటర్వ్యూలో మాట్లాడారు. ఈసందర్భంగా.. వరంగల్ నగర సమగ్రాభివృద్ధి, కుడా ఆధ్వర్యంలో చేపట్టనున్న అభివృద్ధి పనులు, నిధులు, భూసేకరణ, కొత్త ప్రాజెక్టులు.. తదితర కీలక అంశాలను వెల్లడించారు. ఏమన్నారంటే ఆయన మాటల్లోనే..

—అక్షరదర్బార్, ప్రత్యేక ప్రతినిధి

02

అక్షర దర్బార్ EXCLUSIVE INTERVIEW

రోగులకు ఇబ్బందులు కలగొద్దు..

- మెరుగైన సేవలు అందించాలి
- హనుమకొండ కలెక్టర్ ప్రావీణ్య

03

- బీజేపీ, బీఆర్ఎస్ పార్టీలకు షాక్ ఇచ్చిన నేతలు
- మహేష్ కుమార్ గౌడ్ ఆధ్వర్యంలో చేరికలు
- బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు టచ్‌లో ఉన్నారన్న పీసీసీ చీఫ్..

03

కాంగ్రెస్ గూటికి మాజీ ఎంపీ, ఎమ్మెల్యే

మెరుగైన సేవలందించాలి

- మంత్రి కొండా సురేఖ
- ఎంజీఎం ఆవరణలో ఇందిరా మహిళా శక్తి క్యాంటీన్ ప్రారంభం

05

ట్రిబుల్ ఆర్

- వరంగల్ మహానగరం సమగ్ర అభివృద్ధి లక్ష్యంగా ప్రణాళిక
- ఔటర్, ఇన్నర్, రీజినల్ రింగ్ రోడ్లపై స్పెషల్ ఫోకస్
- ఓఆర్ఆర్ నిర్మా ణం కోసం ఎన్ హెచ్ ఏఐకి లేఖ

- మామునూరు ఎయిర్‌పోర్టు నుంచి ఎక్స్ ప్రెస్ హైవేకు ప్రతిపాదన
- ఐఆర్ఆర్ నిర్మా ణం పూర్తికి త్వరలో భూసేకరణ
- ఆ రెండు ప్రాంతాల్లో ఫ్లైఓవర్... ఆర్వోబీ
- అండర్ గ్రౌండ్ డ్రైనేజీకి 70 శాతం డీపీఆర్ సిద్ధం
- హన్మకొండ బస్‌స్టేషన్‌కు ఆధునిక హంగులు..
- ట్రైసిటీలో మూడు మోడ్రన్ బస్‌స్టేషన్లు.. వీటిని కలుపుతూ నియోమెట్రో..
- నిధుల కొరతలేదు.. డెవలప్ మెంట్ పైనే దృష్టి
- మారనున్న చారిత్రక ఓరుగల్లు రూపురేఖలు
- మహా నగరంలో మళ్లీ ఊపందుకున్న రియల్ ఎస్టేట్
- 'అక్షరదర్బార్'తో కుడా చైర్మన్ ఇనగాల వెంకట్రాంరెడ్డి

2041 మాస్టర్ ప్లాన్‌తో చారిత్రక ఓరుగల్లు రూపురేఖలు మారబోతున్నాయి. హైదరాబాద్‌కు దీటుగా వరంగల్ మహా నగరాన్ని తీర్చిదిద్దేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉంది. అభివృద్ధిలో కీలకపాత్ర పోషించే రోడ్ల నిర్మా ణాలపై ప్రత్యేక దృష్టిపెట్టింది. అందులో భాగంగా మహానగరంలో ట్రాఫిక్ సమస్యకు చెక్‌పెడుతూ, భవిష్యత్ అవసరాలను దృష్టిలో పెట్టుకొని ఇన్నర్, ఔటర్, రీజినల్ రింగ్ రోడ్లతో ప్రగతికి బాటలు వేస్తోంది. హన్మకొండ హంటర్ రోడ్డులో న్యూశాయంపేట వద్ద ఫ్లైవోవర్, న్యూశాయంపేట మీదుగా భట్టుపల్లి రోడ్డుపై రైల్వే ట్రాక్ వద్ద రైల్వే ఓవర్ బ్రిడ్జి(ఆర్వోబీ) నిర్మా ణాలపై కసరత్తు జరుగుతోంది అని కాకతీయ అర్బన్ డవలప్‌మెంట్ అథారిటీ (కుడా) చైర్మన్ ఇనగాల వెంకట్రాంరెడ్డి తెలిపారు. హైదరాబాద్ తర్వాత రాష్ట్రంలో అతిపెద్ద దైన వరంగల్ ను రెండో రాజధానిగా తీర్చిదిద్దుతా మని ప్రభుత్వం ప్రకటించిన నేపథ్యంలో కుడా చైర్మన్ ఇనగాల వెంకట్రాంరెడ్డి గురువారం 'అక్షరదర్బార్' ఇంటర్వ్యూలో మాట్లాడారు. ఈసందర్భంగా.. వరంగల్ నగర సమగ్రాభివృద్ధి, కుడా ఆధ్వర్యంలో చేపట్టనున్న అభివృద్ధి పనులు, నిధులు, భూసేకరణ, కొత్త ప్రాజెక్టులు.. తదితర కీలక అంశాలను వెల్లడించారు. ఏమన్నారంటే ఆయన మాటల్లోనే.. —అక్షరదర్బార్, ప్రత్యేక ప్రతినిధి

ఆ ప్రాంతాల్లో ఫ్లైవోవర్ .. ఆర్వోబీ..

ట్రాఫిక్ సమస్యను అధిగమించేందుకు హన్మకొండలోని హంటర్ రోడ్డులో న్యూశాయంపేట జంక్షన్ వద్ద ఫ్లైవోవర్ నిర్మాణానికి కసరత్తు జరుగుతోంది. అదేవిధంగా న్యూశాయంపేట మీదుగా నుంచి కాజీపేట మండలం భట్టుపల్లి వరకు గల రహదారిలో ట్రాక్ వద్ద రైల్వే ఓవర్ బ్రిడ్జి నిర్మించే ప్రతిపాదనలు నడుస్తున్నాయి. ఈ రెండు ప్రాజెక్టులతో న్యూశాయంపేట.. భట్టుపల్లి.. కడిపికొండ ప్రాంతాలు మరింత అభివృద్ధి చెందనున్నాయి. ఆ ఏరియాలో రియల్ ఎస్టేట్ రంగం కూడా మరింత అభివృద్ధి చెందనుంది.

ఆర్ఆర్ఆర్‌పై కసరత్తు..

ఓఆర్ఆర్ పూర్తి అయితే ములుగు, భూపాలపల్లి, పరకాల, నర్సంపేట, మహబూబాబాద్, తొర్రూరు, వర్ధన్నపేట, జనగామ, స్టేషన్‌ఘనపూర్ తదితర ప్రాంతాల నుంచి వచ్చే వాహనాలకు నగరంలోని ట్రాఫిక్ కష్టాలు లేకుండా వెళ్లేందుకు సౌకర్యవంతంగా మారనుంది. అంతేకాకుండా మామునూరు ఎయిర్‌పోర్టు, కాకతీయ మెగా టెక్స్‌టైల్ పార్కు, వరంగల్ కోట, ఎనుమాముల వ్యవసాయ మార్కెట్ తదితర వాటికి వెళ్లేందుకు నగరంలోకి రానవసరం ఉండదు. ఈ ఓఆర్ఆర్ తో పాటు వెంటనే ఆర్ఆర్ఆర్ (రీజినల్ రింగ్ రోడ్డు) పనులు కూడా మొదలుపెడతాం. భవిష్యత్ అవసరాలు దృష్టిలో పెట్టుకొని ట్రిబుల్ ఆర్ నిర్మించేందుకు కసరత్తు జరుగుతోంది. మండలకేంద్రాలను కలుపుతూ ఏర్పాటు చేయనున్న రీజినల్ రింగ్ రోడ్‌తో ట్రాఫిక్ సమస్యకు శాశ్వత పరిష్కారం లభించనుంది. మామునూరు ఎయిర్ పోర్టు నుంచి పెద్దపెండ్యాల, కరుణాపురం వద్ద జాతీయ రహదారికి ఎక్స్ ప్రెస్ వే అనుసంధానం చేయనున్నారు. దీంతో వరంగల్ ఎయిర్‌పోర్టు నుంచి నగరంలోకి ప్రవేశించకుండానే నేరుగా హైదరాబాద్ వెళ్లొచ్చు. అదేవిధంగా హైదరాబాద్ నుంచి వరంగల్ ఎయిర్‌పోర్టుకు రహదారి అనుకూలంగా ఉండనుంది.

త్వరలో ఐఆర్ఆర్ పూర్తి

ఇన్నర్ రింగు రోడ్డు (ఐఆర్ఆర్)ను 13 కిలోమీటర్ల పొడువు, 200 అడుగుల వెడల్పుతో వరంగల్ లో ఖమ్మ ం రోడ్డులోని ఆర్టీవో జంక్షన్ నుంచి ఫోర్ట్ వరంగల్, గొర్రెకుంట, ఎనుమాముల మీదుగా పైడిపల్లి వరకు వద్ద ఓఆర్ఆర్‌కు అనుసంధానం చేయనున్నాం. ఇప్పటికే 8 కిలోమీటర్లు భూసేకరణ పూర్తయింది. రూ.107 కోట్లతో ఏనుమాముల – పైడిపల్లి మధ్య మిగిలిన 5 కిలోమీటర్ల పనుల కోసం త్వరలోనే భూసేకరణ పూర్తికానుంది. ఇప్పటికే సర్వే పూర్తికాగా, మరో కొద్ది రోజుల్లో భూసేకరణ చేపట్టి పనులు ప్రారంభిస్తాం. కొత్తగా నిర్మిస్తున్న 13 కి.మీ ఇన్నర్ రింగ్ రోడ్డు (ఐఆర్ఆర్) చుట్టూ భూములకు భారీగా డిమాండ్ పెరగనుంది. కొత్త వ్యాపారాలు, పరిశ్రమల ఏర్పాటుకు అనుకూలంగా ఐఆర్ఆర్ ఉండనుంది. అలాగే రియల్ ఎస్టేట్ వ్యాపారం జోరందుకునే అవకాశం ఉంది.

ఓఆర్ఆర్ పనులు ఎన్ హె చ్ ఏఐకి..

ఓరుగల్లువాసుల మరో కలయిన ఔటర్ రింగ్ రోడ్డు పనులు చేపట్టేందుకు ప్రభుత్వం కసరత్తు చేస్తుంది. 71 కిలో మీటర్ల వరకు ఓఆర్ఆర్‌ను నిర్మించాలని ప్రతిపాదనలు చేయగా.. ఇందులో భాగంగా రాంపూర్ నుంచి ఆరెపల్లి వరకు 30 కిలోమీటర్ల రోడ్డును నేషనల్ హైవేస్ అథారిటీ ఆఫ్ ఇండియా (ఎన్ హెచ్ ఏఐ) నిర్మించింది. ఇక రాంపూర్ నుంచి నష్కల్, ధర్మపురం, వెంకటాపూర్, ఐనవోలు, పున్నెలు, బొల్లికుంట, కాపుల కానిపర్తి, వసంతాపూర్, ధర్మా రం, బొడ్డు చింతలపల్లి. మొగిలిచర్ల, కొత్తపేట మీదుగా మిగిలిన 41 కిలోమీటర్ల రోడ్డును ఆరెపల్లి వద్ద ఓఆర్ఆర్‌కు అనుసంధానం చేయాల్సి ఉంది. ఇప్పటికే భూసేకరణ ప్రక్రియ మొదలైంది. ఈ నలభై కిమీ ఓఆర్ఆర్ నిర్మా ణ పనులు కూడా ఎన్ హెచ్ ఏఐ చేపట్టనుంది. ఈమేరకు ప్రభుత్వం ఎన్ హెచ్ ఏఐకి లేఖ రాసింది. భూసేకరణ జరిపి అప్పగిస్తామని ప్రభుత్వం లేఖలో పేర్కొంది. త్వరలోనే ఈ పనులు ప్రారంభంకానున్నాయి.

హన్మకొండ బస్‌స్టేషన్‌కు ఆధునిక హంగులు..

హన్మకొండలోని డిస్ట్రిక్ట్ బస్‌స్టేషన్‌ను ఆధునిక హంగులతో తీర్చిదిద్దేందుకు స్థానిక ఎమ్మె ల్యే నాయిని రాజేందర్‌రెడ్డితో కలిసి ప్రణాళికలు రచిస్తున్నాం. త్వరలోనే ఈ బస్‌స్టేషన్ కొత్త సొబగులు అద్దుకుంటుంది. అదేవిధంగా వరంగల్ లో చేపడుతున్న బస్టాండ్ నిర్మా ణ పనులు కొనసాగుతున్నాయి. మరోపక్క కాజీపేటలో కొత్త బస్‌స్టేషన్ నిర్మా ణంపై ఎమ్మె ల్యే దృష్టిసారించారు. స్థలం కేటాయించేందుకు రైల్వే శాఖ ముందుకొచ్చింది. ట్రైసిటీలో మూడు బస్‌స్టేషన్లు సరికొత్తగా రూపుదిద్దుకోనున్నాయి. నియోమెట్రోతో ఈ మూడు బస్‌స్టేషన్లను కలపబోతున్నాం. ప్రతిపాదనలు రెడీ చేస్తున్నాం.

30 ఏండ్ల తర్వాత..

భద్రకాళీ చెరువులో పూడికతీత పనులు జరుగుతున్నాయి. జూన్ వరకు పనులు పూర్తి చేస్తాం. చారిత్రక భద్రకాళీ ఆలయంలో మాడ వీధుల నిర్మా ణం కూడా వీలైనంత తొందర్లోనే కంప్లీట్ అవుతుంది. అదేవిధంగా 30 ఏండ్ల తర్వాత నగరంలోని కాకతీయ మ్యూజికల్ గార్డెన్‌ను పునరుద్ధరించి అందుబాటులోకి తెచ్చేందుకు ప్రభుత్వం ప్రణాళికలు రూపొందించింది. ఈమేరకు నిధులు కూడా మంజూరుచేసింది. వీటితో అభివృద్ధి పనులు చేపట్టి సుందరంగా మ్యూజికల్ గార్డెన్ ను తీర్చిదిద్దుతాం.

డీపీఆర్ రెడీ..

వరంగల్ నగరవాసుల చిరకాల కోరిక త్వరలోనే తీరబోతోంది. అండర్ గ్రౌండ్ డ్రైనేజీ కార్యరూపం దాల్చనుంది. వరంగల్ అభివృద్ధికి ప్రభుత్వం మంజూరు చేసిన నిధుల్లో అత్యధికంగా భూగర్భ డ్రైనేజీకి రూ.4,170 కోట్లు కేటాయించింది. నిధుల కొరతలేదు. 70 శాతం డీపీఆర్ సిద్ధమైంది. కుడా పరిధిని విస్తరించే జీవో రావాల్సి ఉంది. వారం పది రోజుల్లో వస్తది. మరో 100 గ్రామాలు కొత్తగా కుడా పరిధిలో చేరనున్నాయి. అదేవిధంగా స్పోర్ట్స్ సిటీ, ఫైవ్ స్టార్ హోటల్‌కు కుడా ప్రణాళికలు జరుగుతున్నాయి. అదేవిధంగా వరంగల్ ఓటీలో ప్లాట్ల వేలం ద్వారా రియల్ ఎస్టేట్ బూం ఎలా ఉందో తెలుసుకునే ప్రయత్నం చేస్తున్నాం. నగరంలో రియల్ ఎస్టేట్ కూడా మళ్లీ ఊపందుకుంది. చెరువులపై ఇప్పటికే సర్వే పూర్తయింది. హైడ్రా వంటి ఆలోచన లేదు. ఒకవేళ ఏదైనా అథారిటీ వచ్చినా.. పేదలకు ఎలాంటి ఇబ్బందులు ఉండవు.

పేదలకే తొలి ప్రాధాన్యం

- ప్రతి నియోజకవర్గంలో 3,500 ఇందిరమ్మ ఇళ్లు..
- తొలిదశలో 4.50 లక్షల నిర్మాణాలకు అనుమతులు
- ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి
- ఇందిరమ్మ ఇళ్ల మొబైల్ యాప్ ప్రారంభం

అక్షరదర్బార్, హైదరాబాద్: ఇందిరమ్మ ఇళ్ల మొబైల్ యాప్ ప్రారంభమైంది. గురువారం ఉదయం ఇందిరమ్మ ఇళ్ల సర్వే మొబైల్ అప్లికేషన్‌ను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆవిష్కరించారు. ఈ యాప్ ద్వారా రేపటి (శుక్రవారం) నుంచి ఇళ్ల పథకం లబ్దిదారుల ఎంపిక జరుగనుంది. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ మాట్లాడుతూ.. రూ.10 వేలతో ఇందిరమ్మ ఇళ్ల పథకం ప్రారంభమైం దని.. ఇవాళ రూ.5 లక్షలకు చేరుకుందన్నారు. ఇంటి నిర్మాణానికి ప్రతి పేదవాడికి.. రూ.5 లక్షల చొప్పున ఆర్థికసాయం చేస్తామన్నారు. ఆత్మగౌరవంతో బతకా లనే కల నెరవేరాలంటే సొంత ఇల్లు ఉండాలన్నారు. గుడిలేని ఊరు ఉండొచ్చేమోగానీ.. ఇందిరమ్మ ఇల్లు లేని ఊరు లేదన్నారు. కూడు, గూడు, గుడ్డ అందరికీ అందాలనేదే కాంగ్రెస్ సర్కార్ ఆలోచన అని తెలిపారు. తొలిదశలో 4.50 లక్షల ఇళ్ల నిర్మాణానికి పరిపాలన అనుమతులు ఇచ్చామన్నారు. ప్రతి నియోజకవర్గంలో 3,500 ఇందిరమ్మ ఇళ్లు నిర్మిస్తామన్నారు. తొలిదశలో అత్యంత పేదలకే మొదటి ప్రాధాన్యం ఉంటుందన్ని స్పష్టం చేశారు. ఎస్సీలు, ఎస్టీలు, ట్రాన్స్‌జెండర్లు, అత్యంత పేదలకు ప్రాధాన్యం ఇస్తామని సీఎం రేవంత్ రెడ్డి పేర్కొన్నారు.

యాప్ ను ప్రారంభిస్తున్న ముఖ్యమంత్రి రేవంత్

కాంగ్రెస్ గూటికి మాజీ ఎంపీ, ఎమ్మెల్యే

- బీజేపీ, బీఆర్ఎస్ పార్టీలకు షాక్ ఇచ్చిన నేతలు
- మహేష్ కుమార్ గౌడ్ ఆధ్వర్యంలో చేరికలు
- బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు టచ్ లో ఉన్నారన్న పీసీసీ చీఫ్..

అక్షరదర్బార్, హైదరాబాద్: తెలంగాణలో బీజేపీ, బీఆర్ఎస్ పార్టీలకు షాక్ ఇచ్చారు ఆ పార్టీ నేతలు. ఇరు పార్టీలకు చెందిన ఇద్దరు కీలక నేతలు గురువారం కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఉమ్మడి ఆదిలాబాద్‌కు చెందిన బీజేపీ మాజీ ఎంపీ సోయం బాబురావు, బీఆర్ఎస్ మాజీ ఎమ్మెల్యే ఆత్రం సక్కు కాంగ్రెస్ కండువా కప్పుకున్నారు. ఈమేరకు గురువారం గాంధీ భవన్‌లో పీసీసీ చీఫ్ మహేష్ గౌడ్ ఆధ్వర్యంలో వీరి ద్దరూ కాంగ్రెస్ పార్టీ ప్రాథమిక సభ్యత్వం తీసుకున్నారు. వీరికి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు మహేష్ గౌడ్. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.. బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు పలువురు కాంగ్రెస్‌తో టచ్ లో ఉన్నారని.. త్వరలోనే పార్టీలో చేరే అవకాశం ఉందని తెలిపారు.

కోతుల బారి నుండి కాపాడండి

ఎఫ్ఆర్ఓకు ఎమ్మార్పీఎస్ నాయకుల వినతి

అక్షర దర్బార్,మహాదేవపూర్: మండల కేంద్రంలో కోతుల బెడద నుంచి రక్షించాలని కోరుతూ ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు బెల్లంపల్లి సురేష్ ఆధ్వర్యంలో ఫారెస్ట్ రేంజ్ అధికారి రవికి గురువారం వినతిపత్రాన్ని అందజేశారు. కోతుల దాడులతో పిల్లలు, వృద్ధులు గాయాలపాలవుతున్నారని పేర్కొన్నారు. ఇళ్లలో చొరబడి తినుబండారాలను ఇళ్లపై కప్పులను తొలగించి తీవ్ర ఇబ్బందులకు గురి చేస్తున్నాయని తెలిపారు. వెంటనే అటవీశాఖ అధికారులు కోతులు గ్రామాల్లోకి చొరబడకుండా చర్యలు తీసుకోవాలని కోరారు. కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ నాయకులు ధర్మయ్య, సమ్మయ్య, రవితేజ, నిఖిల్ తదితరులు పాల్గొన్నారు.

మెరుగైన సేవలు అందించాలి

హనుమకొండ కలెక్టర్ ప్రావీణ్య

అక్షరదర్బార్, హనుమకొండ : ప్రభుత్వ ఆసుపత్రికి వచ్చే రోగులకు మెరుగైన వైద్య సేవలను అందించాలని హనుమకొండ కలెక్టర్ ప్రావీణ్య అన్నారు. గురువారం కమలాపూర్ లోని ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఆసుపత్రికి వచ్చే రోగులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చూసుకోవాలని వైద్యాధికారులకు సూచించారు. ఆసుపత్రిలో సాధారణ ప్రసవాలు అయ్యేట్టు చూడాలన్నారు. ఆస్పత్రికి వచ్చిన వృద్ధురాలిని ఆరోగ్య విషయాలను అడిగి తెలుసుకున్నారు. అలాగే మందుల కొరత లేకుండా చూసుకోవాలన్నారు. కార్యక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్య అధికారి డాక్టర్ అప్పయ్య, డీఆర్డీవో పీడీ శ్రీనివాస్, వైద్యాధికారి డాక్టర్ నరేష్, వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

సిబ్బందితో మాట్లాడుతున్న కలెక్టర్ ప్రావీణ్య

సామాజిక సేవను అలవర్చుకోవాలి

ఆత్మబంధు ఫౌండేషన్ చైర్మన్ గాజర్ల అశోక్

అక్షరదర్బార్, వరంగల్: ప్రతి ఒక్కరూ సామాజిక సేవ దృక్పథాన్ని అలవర్చుకోవాలని ఆత్మబంధు ఫౌండేషన్ చైర్మన్ గాజర్ల అశోక్ అన్నారు. కొత్తవాడలోని లూయిస్ బ్రెయిలీ ఆదర్శ అంధుల పాఠశాలలో గురువారం అంతర్జాతీయ స్వచ్ఛంద సేవా సంస్థల దినోత్సవం పురస్కరించుకొని ఆత్మబంధు ఫౌండేషన్ ఆధ్వర్యంలో పండ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి ఫౌండేషన్ చైర్మన్ గాజర్ల అశోక్ నేతృత్వం వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రతి ఒక్కరూ సామాజిక సేవ దృక్పథాన్ని అలవర్చుకోవాలన్నారు. మనకంటే ఆర్థికంగా వెనుకబడిన, వివిధ పరిమితుల కారణంగా ఎదుర్కొంటున్న సమస్యలతో బతుకుతున్న వారిని ఆదుకోవడం మానవతా ధర్మం అన్నారు. అంధులను చిన్నచూపు చూడటం దురదృష్టకరమని, ప్రపంచవ్యాప్తంగా ఎన్నో పరిశోధనల్లో, శాస్త్రసాంకేతిక రంగాల్లో అంధులు చక్కగా రాణిస్తున్నారన్నారు. కార్యక్రమంలో డైరెక్టర్లు బాలగోని రమేష్, మంతెన సమ్మయ్య, వెలగందుల రవీందర్, బొల్లెపల్లి విశ్వనాథ్, మండల విజేందర్, గాజర్ల ప్రవీణ్, గాజర్ల నవీన్, జ్ఞానేశ్వరి, చిట్ల చందర్, గిర్నాల శ్రీనివాస్, జిల్లా కోఆర్డినేటర్ గోవిందు వినయ్ కుమార్, వలంటీర్లు రజని కుమార్, రాకేష్, సందీప్, ఎల్వి శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

అంధులకు పండ్లు పంపిణీ చేస్తున్న గాజర్ల అశోక్

ప్రజాపాలన పథకాలపై కళాజాత

దుగ్గొండి అక్షర దర్బార్: తెలంగాణ సర్కారు అందిస్తున్న సంక్షేమ పథకాల అవగాహనకు గ్రామాల్లో తెలంగాణ సాంస్కృతి సారధి ఆధ్వర్యంలో కళాకారులు పథకాలపై కళాజాత గురువారం దుగ్గొండి మండలంలోని చలపర్తి, తిమ్మంపేట గ్రామాల్లో నిర్వహించారు. ఈ సందర్భంగా కళాకారుల టీం సభ్యుడు నెల్లుట్ల సుమన్ మాట్లాడుతూ ప్రజా పాలన విజయోత్సవాలను పురస్కరించుకుని ప్రజాపాలనలో సంక్షేమ పథకాలను, గ్యారంటీలను పాటల రూపంలో ప్రజలకు అవగాహన కల్పిస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో కళాకారులు తాళ్ల సునీల్ , పడిదం రాజేందర్, బరిగెల రవీందర్, యెచన గాదపాక బాబు, తాళ్లపల్లి అశోక్ పాల్గొన్నారు.

అర్హులందరికీ ఇందిరమ్మ ఇండ్లు

- భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు
- శాయంపేట మండలంలో పలు అభివృద్ధి పనులు ప్రారంభం

అక్షర దర్బార్,శాయంపేట : ఏడాది పాలన పూర్తి చేసుకున్న ప్రజాప్రభుత్వం ఇచ్చిన హామీలను ఎంతో బాధ్యతతో నిర్వర్తిస్తూ ముందుకు సాగుతుందని, అభివృద్ధి సంక్షేమ ఫలాలు ప్రతీ ఇంటికీ చేరేలా ప్రజా ప్రభుత్వం పని చేస్తుందని, ఎన్ని ఇబ్బందులు ఎదురైనా ఇచ్చిన హామీలను అమలు చేస్తామని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు అన్నారు. గురువారం శాయంపేట మండలంలోని నరసింహులపల్లి, గట్లకానిపర్తి, సూరంపేట, గోవిందాపూర్, పెద్దకోడెపాక, కొప్పుల, కాట్రపల్లి, రాజుపల్లి, అప్పయ్యపల్లి, హుస్సేన్ పల్లి గ్రామాలతో పాటు శాయంపేట మండల కేంద్రంలో ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు పర్యటించి, పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే శాయంపేటలో మీడియాతో మాట్లాడారు. ప్రజాపాలనలో త్వరలోనే అర్హులకు ఇందిరమ్మ ఇళ్లు ఇస్తామని అన్నారు. తాము ప్రజా సేవకులమని నియోజకవర్గ ప్రజల కష్టాలు తీర్చేందుకు 18 గంటల పాటు పని చేస్తున్నట్లు తెలిపారు. అనంతరం లబ్దిదారులకు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను అందజేశారు. కార్యక్రమంలో మండల అధ్యక్షులు బుచ్చిరెడ్డి, పరకాల మార్కెట్ మాజీ చైర్మన్ పోలేపల్లి శ్రీనివాస్ రెడ్డి, సీనియర్ నాయకులు చల్ల చక్రపాణి చిందరవి, మాజీ ఎంపిటిసి కొమ్ముల భాస్కర్, మాజీ సర్పంచ్ భూక్యా రమేష్, దుబాసి కృష్ణమూర్తి, మారేపల్లి రాజేందర్ తదితరులు పాల్గొన్నారు.

రిలీఫ్ ఫండ్ చెక్కులను అందిస్తున్న ఎమ్మెల్యే గండ్ర

అక్షర దర్బార్
voice of the people తెలుగు దినపత్రిక

రైతులు భూసారాన్ని పెంపొందించాలి

జిల్లా వ్యవసాయ అధికారి ఎం.విజయ భాస్కర్

అక్షర దర్బార్,రేగొండ : రైతులు భూసారాన్ని పెంపొందించుకోవాలని భూపాలపల్లి జిల్లా వ్యవసాయ అధికారి ఎం. విజయ భాస్కర్ అన్నారు. గురువారం మృత్తిక దినోత్సవం సందర్భంగా మండల కేంద్రంలోని మండల వ్యవసాయ అధికారి వాసుదేవ రెడ్డి ఆధ్వర్యంలో రైతు వేదికలో రైతులతో ఏర్పాటు చేసిన అవగాహన సదస్సులో ఆయన ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. రైతులు భూసార పరీక్ష ఆధారంగా ఎరువులు వాడాలని సూచించారు. రసాయనిక ఎరువులకు బదులుగా జీవన ఎరువులు వాడి భూసారాన్ని పరిరక్షించుకోవాలని కోరారు. కార్యక్రమంలో వ్యవసాయ సహాయ సంచాలకులు భూపాలపల్లి ఎం రమేష్, కోరమండల్ కంపెనీ ప్రతినిధి సుమన్ రెడ్డి, వ్యవసాయ విస్తరణ అధికారులు, రైతులు పాల్గొన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న జిల్లా వ్యవసాయాధికారి విజయ భాస్కర్

వరి కొయ్యలను కాలబెట్టొద్దు

వ్యవసాయాధికారి శ్రీనివాస్

అక్షర దర్బార్, పరకాల : ప్రపంచ మృత్తిక (నేల) దినోత్సవం సందర్భంగా పరకాల మండలంలోని కామారెడ్డిపల్లె, పరకాల, నాగారం రైతు వేదికల్లో మండల వ్యవసాయ అధికారి శ్రీనివాస్ రైతులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ మాట్లాడుతూ.. భవిష్యత్తు తరాలకు సుస్థిరమైన, సారవంతమైన నేలను అందించాలని కోరారు. రైతులు కొయ్యకాలు కాలబెట్టకుండా భూమిలోనే కలియ దున్నాలని కోరారు. కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణ అధికారులు అహ్మద్ రజా, శైలజ, కాటమ రాజు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

హమాలీల కూలీరేట్లను పెంచాలి

ఏఐఎఫ్టీయూ (న్యూ) తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు మోడెం మల్లేష్

అక్షరదర్బార్, కొత్తగూడ : పెరుగుతున్న ధరలకు అనుకూలంగా హమాలీల కూలీలు పెంచి వారిని ఆదుకోవాలని ఏఐఎఫ్టీయూ (న్యూ) తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు మోడెం మల్లేష్ డిమాండ్ చేశారు. గురువారం మిల్ అండ్ హమాలీ వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో మహబూబాబాద్ జిల్లా కొత్తగూడెం మండలం పొగళ్లపల్లి, కొత్తగూడలో ధర్నా నిర్వహించారు. ముఖ్య అతిథిగా మోడం మల్లేశం హాజరై మాట్లాడారు. నిత్యావసర సరుకుల ధరలు ఆకాశాన్ని అంటుతున్నా యని,. ప్రభుత్వ విద్య, వైద్యం పేదలకు అందని ద్రాక్షలా మారిందని వాపోయారు. పాలకవర్గాలు తీసుకువస్తున్న కార్మిక వ్యతిరేక విధానా లతో కార్మిక వర్గం నిరంతరం శ్రమ దోపిడీకి గురవుతుందన్నారు. కేంద్ర ప్రభుత్వం వెంటనే స్పందించి కార్మిక కోడులను రద్దుచేసి గత కార్మిక చట్టాలను కొనసాగించాలని కోరారు. కార్యక్రమంలో, తెలంగాణ రైతు కూలీ సంఘం జిల్లా కార్యదర్శి కామ్రేడ్ బొర్ర ఆనంద్ కార్మిక సంఘం మండల అధ్యక్షులు జూల రాజు, నాయకులు మాడిపెద్ది శ్రీను, మామిడి శ్రీను ఈగమ్ రవి సింగన్న బోయిన లింగయ్య ఇరుపసారంగపాణి కొర్ర కిషన్ నారబోయిన రామన్న, ఆవుల వెంకన్న, మాదాసి అశోక్, వల్లెపు వెంకన్న, శానబోయిన శ్రీను, సర్రా నాగరాజు, దిండి కుమార్, నక్క భిక్షం సిరబోయిన సంతోష్ గట్టి సతీష్ ఆగబోయిన మణిందర్, సుక్క వీరన్న తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న ఎంపీడీవో వెంకటేశ్వర్లు

సీఎం కప్ నిర్వహణకు ఏర్పాట్లు చేయండి

ఎంపీడీవో వెంకటేశ్వర్లు

అక్షర దర్బార్, మహదేవపూర్ : ఈనెల 7,8 తేదీల్లో విలేజ్ లెవల్, 10 నుండి 12 వరకు మండల స్థాయిలో జరిగే సీఎం కప్ నిర్వహణకు అన్ని ఏర్పాట్లు చేయాలని ఎంపీడీవో వెంకటేశ్వర్లు గ్రామపంచాయతీ కార్యదర్శు లకు ఆదేశించారు. గురువారం మహదేవపూర్ మండల పరిషత్ కార్యాలయంలో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. క్రీడాకారులు http:// cmcup 2024.telangana.gov.in పోర్టల్ లో రిజిస్ట్రేషన్ చేసుకోవాలని సూచించారు. మండల స్థాయిలో గెలు పొందిన క్రీడాకారులను జిల్లాస్థాయి క్రీడా పోటీల్లో పాల్గొంటారని తెలిపారు. సమావేశంలో మహదేవపూర్ ఎంఈవో ప్రకాష్ బాబు, పీఈటీలు, పంచాయతీ కార్యదర్శి పాల్గొన్నారు.

మున్నూరు కాపు మహిళా స్టేట్ సొసైటీ డైరెక్టర్ గా బొజ్జం రజిత

అక్షర దర్బార్, పరకాల: మున్నూరు కాపు మహిళా స్టేట్ సొసైటీ డైరెక్టర్ గా పరకాల పట్టణానికి చెందిన బొజ్జం రజిత రమేష్ ఎన్నికయ్యారు. గురువారం సిద్దిపేట జిల్లా ములుగు గ్రామంలో వేములవాడ ఎమ్మెల్యే, ప్రభుత్వ చీఫ్ విప్ ఆది శ్రీనివాస్, సర్దార్ పుట్ట పురుషోత్తం రావు పటేల్ అధ్యక్షతన మున్నూరు కాపు మహిళా పరస్పర వినియోగదారుల ఎన్నికలు నిర్వహిం చారు. ఈ మేరకు నియామక పత్రాన్ని వేములవాడ ఎమ్మెల్యే, ప్రభుత్వ చీఫ్ ఆది శ్రీనివాస్ అందిం చారు. ఈ సందర్భంగా బొజ్జం రజిత మాట్లాడుతూ తన నియామకానికి సహకరించిన మున్నూరు కాపు సంఘం పెద్దలకు కృతజ్ఞతలు తెలిపారు.



యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడిగా నాగరాజు

అక్షర దర్బార్,శా యంపేట : శాయంపేట యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడిగా శాయంపేట గ్రామానికి చెందిన సాధు నాగరాజు ఎన్నికయ్యారు.

ఇటీవల నిర్వహించిన పార్టీ అంతర్గత ఎన్నికల్లో ఆయన అత్యధికంగా ఓట్లు సాధించి గెలుపొందాడు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తనపై నమ్మకంతో ఓట్లు వేసిన యూత్ నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు. మండలంలో పార్టీ అభివృద్ధి కోసం తన వంతు కృషి చేస్తానన్నారు. తనపై నమ్మకం ఉంచి ఎన్నికకు సహకరించిన భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావుకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

మూడు ఇసుక ట్రాక్టర్లు సీజ్

అక్షర దర్బార్, నర్సింహుల పేట : నర్సింహులపేట మండలంలోని పలు గ్రామాల్లో అక్రమంగా ఇసుక తరలిస్తున్న మూడు ట్రాక్టర్లను పోలీస్ సిబ్బంది సీజ్ చేసి పోలీస్ స్టేషన్ కు తరలిం చారు. ఇసుక అక్రమ రవాణా చేసినా, ట్రెంచ్ లను ధ్వంసం చేసినా చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసు కుంటామని తహసీల్దార్ నాగరాజు హెచ్చరించారు.

యూత్ కాంగ్రెస్ సహాయ కార్యదర్శిగా నిమ్మల శ్రీనివాస్ యాదవ్

అక్షర దర్బార్, నర్సింహుల పేట : నర్సింహులపేట మండల యూత్ కాంగ్రెస్ సహాయ కార్యదర్శిగా నర్సిం హులపేట గ్రామానికి చెందిన నిమ్మల శ్రీనివాస్ ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. తన ఎన్నిక లకు సహకరించిన డోర్నకల్ ఎమ్మెల్యే, విప్ జాటోత్ రామచంద్రనాయక్ కు ధన్యవాదాలు తెలిపారు. నర్సింహులపేట మండలంలో కాంగ్రెస్ పార్టీని బలోపేతం చేస్తానని తెలిపారు.

ముగ్గురు అంతర్ రాష్ట్ర దొంగల ముఠా అరెస్టు

20 లక్షల విలువైన బంగారు, వెండి ఆభరణాలు, టీవీ, ఫోన్ ఆరు బైకులు స్వాధీనం

అక్షర దర్బార్, జయశంకర్ భూపాలపల్లి ప్రతినిధి : ముగ్గురు అంతర్ రాష్ట్ర దొంగల ముఠాను పోలీసులు పట్టు కున్నారు. ఈ మేరకు వివరాలను జిల్లా పోలీసు కార్యాల యంలో గురువారం ఎస్పీ కిరణ్ ఖరే మీడియాకు వెల్లడిం చారు. మంచిర్యాల జిల్లా గాంధీనగర్ కు చెందిన తాటికొండ స్వామి చరణ్ అలియాస్ మున్నా అసిఫాబాద్ జిల్లా తిర్యానికి చెందిన కురాసేన రాష్ట్ర వ్యాప్తంగా వివిధ పోలీస్ స్టేషన్ల పరిధిలో దొంగతనాలకు పాల్పడి బంగారు, వెండి ఆభరణాలను, బైకులను దొంగిలించేవారు. ఈ క్రమంలో దొంగిలించిన సొత్తును విక్రయించేందుకు నిందితులు వెళ్తుండగా కాటారం సీఐ నాగార్జున రావు, ఎస్సై అభినవ్, సిబ్బంది ఆధ్వర్యంలో మద్దులపల్లి చెక్ పోస్ట్ వద్ద వాహనాల తనిఖీ చేస్తుండగా నిందితులు పట్టుబడ్డారు. వీరిని విచారించగా నేరాలను ఒప్పుకున్నారు. వారి నుంచి రూ.20 లక్షల విలువైన బంగారు, వెండి ఆభరణాలు, ఆరు బైకులు, సెల్ ఫోన్ ను స్వాధీనం చేసుకుని కేసు నమోదు చేసి రిమాండ్ కు తరలించినట్లు ఎస్పీ కిరణ్ ఖరే తెలిపారు. కేసు ఛేదనలో సమర్థవంతంగా విధులు నిర్వర్తించిన డీఎస్పీ రామ్మోహన్ రెడ్డి, సీఐ నాగార్జున రావు, సీసీఎస్ ఇన్ స్పెక్టర్ వెంకటేశ్వర్లు, ఎస్సైలు అభినవ్, మహేందర్, క్లూస్ టీం ఇన్ స్పెక్టర్ రాజకుమార్, సిబ్బంది శీను, లక్ష్మీరాజ్, హరి, హరీష్, ప్రసాద్, జగన్, లవన్, ఐటీ కోర్ వేణు, హోంగార్డులు తిరుపతి హోంగార్డు రాజయ్య ఐటీ కారు వేణు, హోంగార్డు రాజయ్యను ఎస్పీ అభినందించారు.

నిందితుల నుంచి స్వాధీనం చేసుకున్న సొత్తును చూపిస్తున్న ఎస్పీ కిరణ్ ఖరే

పట్టుబడిన గుట్కాలను చూపుతున్న

నిషేధిత గుట్కా పట్టివేత

అక్షర దర్బార్, పరకాల : పరకాల పట్టణంలో గురువారం టాస్క్ ఫోర్స్ ఏసీపీ మధుసూదన్ ఆదేశాల మేరకు టాస్క్ ఫోర్స్ సీఐ శ్రీధర్ నిషేధిత గుట్కాలపై దాడులు నిర్వహించగా పరకాల పట్టణంలోని కిరాణా వర్తక వ్యాపారి రేపాల చంద్రశేఖర్ గుప్తా నుండి రూ.79,800 విలువగల గుట్కా ప్యాకెట్లను స్వాధీన పరుచుకొని నిందితులతో పాటు దొరికిన సొత్తును పరకాల పోలీస్ స్టేషన్లో అప్పగించినట్లు సీఐ శ్రీధర్ తెలిపారు.



నూతన దంపతులను ఆశీర్వదిస్తున్న వెంకటేశ్వర్లు

నూతన వధూవరులను ఆశీర్వదించిన నాగుర్ల..

అక్షర దర్బార్, పరకాల : పరకాలలోని లలిత కన్వెన్షన్ లో ధనలక్ష్మి కాటన్ ఇండస్ట్రీస్ అధినేత ఎర్ర రమాదేవి-హరిశంకర్ ల పుత్రుడు నాగరాజు సుప్రియల వివాహ మహోత్సవానికి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించిన తెలంగాణ రాష్ట్ర రైతు రుణ విమోచన కమిషన్ మాజీ చైర్మన్ నాగుర్ల వెంకటేశ్వర్లు. ఆయనతోపాటు గందే వెంకన్న, సత్యనారాయణ, భాస్కర్, ప్రభు, నల్లెల అనిల్ తదితరులు పాల్గొన్నారు.

కుంకుమేశ్వరాలయంలో షష్టి మహోత్సవం..

ఏడు రోజులు నిత్య పూజలు..

అక్షర దర్బార్, పరకాల : పరకాల పట్టణంలో సుప్రసిద్ధ శైవ క్షేత్రముగా విరిజిల్లుతున్న శ్రీ కుంకుమేశ్వర స్వామి దేవస్థానంలో శుక్రవారం రోజు శ్రీ సుబ్రహ్మణ్య షష్టి జాతర ప్రారంభమగునని ఆలయ కమిటీ తెలిపారు.

ఆలయంలో ఏడు రోజులు నిత్య పూజలతో వివిధ అలంకరణలతో స్వామి వారికి విశేష పూజలు ప్రముఖ శైవ నామ పండితులు బ్రహ్మశ్రీ కోమాళ్ళపల్లి సంపత్ శర్మ, బ్రహ్మశ్రీ పాపకంటి వీరయ్య శర్మ పర్యవేక్షణలో వేద మంత్రోత్సవాలతో శివనామ సంకీర్తనతో విశేష సంస్కృత కార్యక్రమంలో నిర్వహించడం జరుగుతుంది.

హయగ్రీవాచారికి ఘన నివాళి

- వర్ధంతి కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే నాయిని, ఎమ్మెల్సీ సారయ్య

అక్షరదర్బార్, హనుమకొండ: మాజీ మంత్రి హయగ్రీవచారి 28వ వర్ధంతిని పురస్కరించుకుని కాంగ్రెస్ పార్టీ ప్రజాప్రతినిధులు, నేతలు ఘనంగా నివాళులు అర్పించారు. గురువారం హనుమకొండలో జరిగిన ఈ కార్యక్రమంలో వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్‌రెడ్డి, ఎమ్మెల్సీ బస్వరాజ్ సారయ్య, ఏఐసీసీ సభ్యులు బొద్దిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి, మాజీ ఎమ్మెల్యే ఆరెల్లి మోహన్, మున్సిపల్ ఫ్లోర్ లీడర్ తోట వెంకన్న, సీనియర్ కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ హయగ్రీవచారి వరంగల్ లో కాంగ్రెస్ పార్టీ అభివృద్ధికి ఎనలేని కృషి చేశారని అన్నారు. ఆయన నిజమైన స్వాతంత్ర్య సమరయోధుడని, దేశం, తెలంగాణ కోసం నైజాంలకు వ్యతిరేక పోరాటంలో ఉమ్మడి రాష్ట్రంలో అండర్‌గ్రౌండ్ లో ఉండి ప్రాణాలకు తెగించి పనిచేశారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నేతలు రేపల్లె శ్రీనాథ్, సునిల్, యాదగిరితో పాటు వీసం సురేందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి, ఎమ్మెల్సీ బస్వరాజు సారయ్య

రికార్డులను పరిశీలిస్తున్న కలెక్టర్ ప్రావీణ్య

రైస్ మిల్లులో కలెక్టర్ తనిఖీలు

- కొనుగోలు కేంద్రం నుంచి వచ్చిన ధాన్యం పరిశీలన

అక్షరదర్బార్, హనుమకొండ: హనుమకొండ జిల్లా కమలాపురం మండలం మరిపెల్లిగూడెం గ్రామంలోని ఓ రైస్ మిల్లును జిల్లా కలెక్టర్ పి. ప్రావిణ్య గురువారం సందర్శించారు. ఐకేపీ ధాన్యం కొనుగోలు కేంద్రం ద్వారా కొనుగోలు చేసిన సన్న, దొడ్డు రకం ధాన్యం ఈ రైస్ మిల్లుకు రాగా ఆ ధాన్యం వివరాలను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. రైస్ మిల్లులో ధాన్యం పడుతుండగా ఆమె పరిశీలించారు. కలెక్టర్ ప్రావీణ్య వెంట హనుమకొండ డీఎస్ వో కొమరయ్య, సివిల్ సప్లై కార్పొరేషన్ జిల్లా మేనేజర్ మహేందర్, ఇతర అధికారులు తదితరులు పాల్గొన్నారు. ధాన్యం కేటాయింపులో ఆరోపణలు వస్తున్న నేపథ్యంలో జిల్లా కలెక్టర్ ఈ రైస్ మిల్లును సందర్శించి కొనుగోలు కేంద్రం నుంచి వచ్చిన ధాన్యాన్ని పరిశీలించటం చర్చనీయాంశమైంది.

ఫెస్టిసైడ్స్ షాపుపై విజిలెన్స్, వ్యవసాయ అధికారుల దాడి

నర్సంపేట: అక్షర దర్బార్: నర్సంపేట పట్టణంలోని ఓ ఫెస్టిసైడ్స్ షాపుపై విజిలెన్స్ అధికారులు, వ్యవసాయ అధికారులు దాడి చేసిన సంఘటన గురువారం మధ్యాహ్నం చోటు చేసుకుంది.

తనిఖీలు నిర్వహిస్తున్న అధికారులు

నర్సంపేట పట్టణంలోని జయశ్రీ థియేటర్ సమీపంలో గల హరి ట్రేడర్స్ షాపుపై అధికారులు దాడి చేశారు. బేయర్ కంపెనీకి చెందిన గడ్డి మందులను డీలర్ నుండి కాకుండా ఆన్లైన్ లో కొనుగోలు చేశాడన్న కారణంగా దాడి చేసినట్లు తెలుస్తోంది. హరి ట్రేడర్స్ షాపుకి చేరుకున్న అధికారులు బిల్ బుక్స్ ని, గో డౌన్ ని పరిశీలించారు. అనుమతి లేకుండా అక్రమంగా గడ్డి మందులను ఆన్లైన్ లో కొనుగోలు చేసి రైతులకు అమ్ముతున్నట్లు అధికారులు గుర్తించారు. అక్రమ వ్యాపారం చేసినట్లు రుజువు అయితే చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటామని అధికారులు స్పష్టం చేశారు.

మెరుగైన సేవలందించాలి

- మంత్రి కొండా సురేఖ
- ఎంజీఎం ఆవరణలో ఇందిరా మహిళా శక్తి క్యాంటీన్ ప్రారంభం

అక్షరదర్బార్, వరంగల్ : ఎంజీఎంలో రోగులకు మెరుగైన సేవలందించాలని మంత్రి కొండా సురేఖ వైద్యులకు సూచించారు. ప్రజా పాలన విజయోత్సవాల్లో భాగంగా ఐదవ రోజు రాష్ట్ర అటవీ, దేవాదాయ పర్యావరణ శాఖ మంత్రి కొండా సురేఖ గురువారం ఎంజీఎం ఆవరణలో ఏర్పాటు చేసిన ఇందిరా మహిళా శక్తి క్యాంటీన్‌ను ప్రారంభించారు. ఓపీ రోగుల కోసం ఏర్పాటుచేసిన నూతన కంప్యూటర్, ఫార్మసీ కౌంటర్లను మేయర్ గుండు సుధారాణి, కలెక్టర్ డాక్టర్ సత్య శారద, బల్దియా కమిషనర్ డాక్టర్ అశ్విని తానాజీతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి సురేఖ మాట్లాడుతూ.. ప్రజా ప్రభుత్వం స్వయం సహాయక సంఘాల మహిళలకు వ్యవసాయ, వ్యాపార, విద్య రుణాలు ఇచ్చి ఆర్థికంగా చేయూత అందిస్తున్నదన్నారు. ఆసుపత్రిలో ప్రతి రోజు ఓపీ విభాగంలో సుమారు 3 వేల మంది వైద్య సేవలు పొందుతారని, రోగుల సౌకర్యార్థం నాలుగు కౌంటర్ల నుండి 10వేలకు పెంచామన్నారు. రోగులు గంటల తరబడి వేచి చూడాల్సిన అవసరం ఉండదని అన్నారు. రిపీట్ ఓపీ కోసం ఓపీ షెడ్ లో ప్రత్యేక గదిని అందుబాటులోకి తేవడంతోపాటు రోగుల సహాయకులు సేద తీర్చేలా ఏర్పాట్లు చేశామని మంత్రి తెలిపారు. డయాలసిస్, హృద్రోగ, పీడియాట్రిక్ విభాగాలను మరింత బలోపేతం చేస్తామని అన్నారు.

రూ.కోటి ప్రపోజల్!

- పెళ్లి చేసుకోవాలి లేదంటే డబ్బు ఇవ్వాలని, యువతి తరపున ప్రతిపాదన
- ఎస్సై హరీష్ సూసైడ్ కేసు విచారణలో వెలుగులోకి పలు అంశాలు

అక్షరదర్బార్, వరంగల్ : వాజేడు పోలీసు సబ్ ఇన్స్పెక్టర్ రుద్రారపు హరీష్ సూసైడ్ కేసు విచారణలో పలు అంశాలు వెలుగులోకి దృష్టికి వస్తున్నట్లు తెలిసింది. ఇన్ స్టాగ్రామ్ ద్వారా తనకు పరిచయమైన యువతి తరపున సెటిల్మెంట్ కోసం రూ.కోటి ప్రపోజల్ ఎస్సై హరీష్ ముందుకు వచ్చినట్లు సమాచారం. అయితే తాను రూ.30 లక్షల వరకు ఇవ్వటానికి ఎస్సై సుముఖత వ్యక్తం చేసినట్లు తెలిసింది. ములుగు జిల్లా వాజేడు ఎస్సై హరీష్ సోమవారం ముళ్లకట్ట వద్ద గల ఓ రిసార్టులోని గదిలో సర్వీస్ రివాల్వర్ తో కాల్చుకుని ఆత్మహత్యకు పాల్పడిన విషయం తెలిసిందే. హరీష్ ఆత్మహత్యను తీవ్రంగా పరిగణిస్తున్న పోలీసులు ఆయన సూసైడ్ కు దారి తీసిన పరిణామాలపై లోతుగా విచారణ జరుపుతున్నారు. ఈ క్రమంలో పలు విషయాలు బయటకు వస్తున్నట్లు తెలిసింది. ఇటీవల హరీష్ కు పెళ్లి నిశ్చయం కావడంతో అప్పటికే ఇన్ స్టాగ్రాం ద్వారా పరిచయమైన సూర్యపేట జిల్లాకు చెందిన యువతి తనను పెళ్లి చేసుకోవాలని హరీష్ పై ఒత్తిడి పెంచినట్లు సమాచారం. ఈ క్రమంలో అంతకుముందే ముగ్గురు యువకులతో స్నేహంగా ఉండేదని తెలియడంతో సదరు యువతని పెళ్లి చేసుకోవడానికి ఎస్సై హరీష్ నిరాకరించినట్లు తెలిసింది. దీంతో మాట్లాడుకుందామని అనుకున్న ఇద్దరు ఆదివారం ముళ్ళకట్ట వద్ద ఉన్న రిసార్టుకు వెళ్లారు. ఈ క్రమంలో ఇద్దరి మధ్య తీవ్ర వాగ్వాదం చోటు చేసుకున్నట్లు సమాచారం. దీంతో ఆ యువతి తాను పోలీసు ఉన్నతాధికారులను కలిసి చెప్తానని బెదిరించడంతో మనస్థాపం చెందిన ఎస్సై హరీష్ ఆత్మహత్యకు పాల్పడినట్లు తెలుస్తోంది. అంతేకాదు పోలీస్ శాఖలోని కొందరి నుంచి కూడా సదరు యువతని పెళ్లి చేసుకోవాలని ఎస్సై హరీష్ పై ఒత్తిడి వచ్చినట్లు విచారణలో బయటపడుతున్నట్లు సమాచారం.